

www.hamsakalam.com
PRGI: TGTEL/26/A3129
సంచలన తెలుగు దినపత్రిక
# హంస కలం వార్త
HAMSA KALAM VARTA
చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి



EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:90 TUESDAY , AUGUST 18, 2026 PAGES:8 COST: 4 /-

ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 90 మంగళవారం 18 ఆగస్టు 2026 పేజీలు :8 వెల: 4/-

# ‘దిమాగీ నక్సల్స్’పై రిజిజు వివరణ



**‘దిమాగీ నక్సల్స్’.. ఎవరో చెప్పిన కేంద్ర మంత్రి రిజిజు**
**మావోయిస్టులకు మద్దతుదారులు తొలి వర్గమన్న రిజిజు**
**ఆర్టికల్ 370 అనుకూలంగా ఉండేవారిని రెండో వర్గంగా వెల్లడి**
**‘చికెన్ నెక్’ను వేరు చేయాలనుకునేవారు మూడో వర్గమని వివరణ**

హంసకలం వార్త : ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో చేసిన ‘దిమాగీ నక్సల్స్’ వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీ శాయి. అసలు ‘దిమాగీ నక్స ల్స్’ అంటే ఎవరనే ప్రశ్నలు ప్రతిపక్షాల నుంచి వచ్చాయి. ఈ నేపథ్యంలో కేంద్ర పార్లమెంటరీ వ్యవ హారాల మంత్రి కిరణ్ రిజిజు స్పంది ంచారు. ఆ పదంతో ఎవరిని ఉద్దేశిసు ్తన్నారో మూడు అంశాల ద్వారా వివరి ంచారు. మావోయిస్టులకు మద్దతు ఇస్తూ రాజ్యాంగాన్ని తిరస్కరించేవారిని ‘దిమాగీ నక్సల్స్’గా **మిగతా2లో**

# పేదల ఆరోగ్యం.. మా బాధ్యత



## పేదల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత
## టిమ్స్ ద్వారా పేదలకు మెరుగైన వైద్యం
## 2027 డిసెంబర్ నాటికి ఆస్పత్రుల నిర్మాణం పూర్తి

హంసకలం వార్త :తెలంగాణ ప్రజా పాలనలో విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నా రు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అందిపుచ్చు కునేలా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన **మిగతా2లో**

# ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదు

**●22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు ●ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దని సూచన ●22ఏలో ఉందని దరఖాస్తు తిరస్కరించొద్దని ఆదేశం ●భూమి నిషేధిత జాబితాలోకి ఎలా వచ్చిందో పరిశీలన ●రికార్డులు పూర్తిగా తనిఖీ చేసి నిర్ణయం తీసుకోవాలని ఆదేశం**



హంసకలం వార్త : 22ఏ నిషేధిత భూముల జాబితాలో ప్రైవేటు భూములు చేరుతున్న అంశంపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. 22ఏను అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను పదేపదే కార్యాలయాల **మిగతా2లో**



## రాహుల్ గాంధీ ఆస్తుల కేసులో కేంద్రానికి సుప్రీంకోర్టు కీలక ప్రశ్న

**●రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తుల కేసు**
**●కేసులోని ఆరోపణలు అంత తీవ్రమైనవైతే సీబీఐ, ఈడీ ఇన్నాళ్లు ఎందుకు ఊరుకున్నాయన్న సుప్రీంకోర్టు**
**●కోర్టుల నుంచి ఆదేశాలు వచ్చేంత వరకు ఎందుకు వేచి చూశాయని ప్రశ్న**

హంసకలం వార్త : కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తుల కేసు విచా రణలో భాగంగా కేంద్ర దర్యాప్తు సంస్థలు (సీబీఐ, ఈడీ), కేంద్ర ప్రభుత్వంపై భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. **మిగతా2లో**



## విద్యార్థులు, పరిశ్రమలను కలిపే జాబ్ పోర్టల్

హంసకలం వార్త : దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకట స్వామి తెలిపారు. సోమవారం జిల్లాలోని మనోహ రాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామిక ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. ఈ ప్రాంతంలో వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని.. **2లో**



## ఎన్‌టీఏపై రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం

**విద్యార్థుల సమయాన్ని వృథా చేస్తున్నారు.. యూజీసీ-నెట్ పరీక్షల రద్దుపై రాహుల్ ఫైర్**
**మూడు సబ్జెక్టుల యూజీసీ-నెట్ పరీక్షలు రద్దు**
**“తప్పు ఎన్‌టీఏది.. శిక్ష విద్యార్థులకా?” అని ప్రశ్న**
**విద్యార్థుల సమయం, డబ్బు వృథా చేస్తున్నారని విమర్శ**
**ప్రశ్నపత్రాలు లీకయ్యాయా? అని కేంద్రాన్ని నిలదీత**
**ఎన్‌టీఏలో జవాబుదారీతనం ఉండాలని డిమాండ్**

హంసకలం వార్త : యూజీసీ-నెట్ పరీక్ష నిర్వహణలో ఎన్‌టీఏ లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. “ఎన్‌టీఏ తప్పు చేస్తోంది.. దానికి విద్యార్థులు శిక్ష అనుభవిస్తున్నారు” అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి పరీక్షకు సిద్ధమైన విద్యార్థులు.. మళ్లీ దాని కోసం సమయం, **మిగతా2లో**

# స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే భారీ కుట్ర భగ్నం



**ఐఎస్ఐ అండతో పనిచేస్తున్న షాజాద్ భట్టి ఉగ్ర నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశామన్న అమిత్ షా**
**స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దాడుల కుట్రను భగ్నం చేశామన్న అమిత్ షా**
**14 రాష్ట్రాల్లో విస్తృతంగా ఆపరేషన్లు.. 200 మందికి పైగా అరెస్ట్**

2 పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతుతో కార్యకలాపాలు సాగిస్తున్న ‘షాజాద్ భట్టి నెట్‌వర్క్’ అనే ఉగ్రవాద ముఠాను పూర్తిగా నిర్మూలించినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం ప్రకటించారు.

## రేవంత్ ఇల్లు కూడా నిషేధిత జాబితాలో ఉంది

**●జాబితా నుంచి సీఎం ఇంటిని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణ**
**●నిషేధిత ఆస్తుల జాబితాపై విచారణ జరిపి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్**
**●సామాన్యుల పరిస్థితి ఏమిటన్న హరీశ్ రావు**



హంసకలం వార్త :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం కూడా నిషేధిత ఆస్తుల జాబితాలో ఉందని,దానిని ఆ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం తెరవెనుక ప్రయత్నాలు చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు **మిగతా2లో**

# తెలంగాణలో ‘సర్’ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల



## 92 లక్షల మందికి నోటీసులు!

**●తెలంగాణలో సర్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల ●ముసాయిదాలో 2.64 కోట్ల మంది పేర్లు ●92 లక్షల మందికి నోటీసులు ఇవ్వనున్నట్లు వెల్లడి ●నోటీసులకు సెప్టెంబర్ 16 వరకు గడువు ●ఏఎస్‌బీ జాబితాలో 73 లక్షల మంది**

హంసకలం వార్త : తెలంగాణలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సోమవారం వివరాలు వెల్లడించారు. సర్‌కు ముందు రాష్ట్రంలో 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నారని **మిగతా2లో**

# పేదల ఆరోగ్యం.. మా బాధ్యత

### పేదల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత

పేదల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత 32 నెలల్లో ఆరోగ్యశ్రీ కోసం రూ.2,600 కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఆస్పత్రుల సామర్థ్యాన్ని మరింత పెంచుతున్నామని తెలిపారు.

### టిమ్స్ ద్వారా పేదలకు మెరుగైన వైద్యం

తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రులు పేదలకు ఎంతో ఉపయోగపడతాయని సీఎం అన్నారు. గత పాలకులు టిమ్స్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను మర్చిపోయారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో మూడు టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాన్ని వేగంగా చేపట్టామని తెలిపారు. అదే విధంగా వరంగల్‌లోనూ ఆస్పత్రి నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు.

### 2027 డిసెంబర్ నాటికి ఆస్పత్రుల నిర్మాణం పూర్తి

2027 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి ఆరు నెలలకు ఒక ఆస్పత్రిని ప్రారంభించే దిశగా ప్రణాళిక రూపొందించామని సీఎం వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తోందని తెలిపారు. ఆస్పత్రుల నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేపడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# విద్యార్థులు, పరిశ్రమలను కలిపే జాబ్ పోర్టల్..

దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం జిల్లాలోని మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డి పల్లిలోని పారిశ్రామిక ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని.. స్కిల్డ్ మ్యాన్ పవర్ అవసరం ఉందని అన్నారు. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమానులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతంలో, దేశంలో నిరుద్యోగం పెద్ద సమస్యగా మారిందన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. స్థానిక పరిశ్రమలకు కూడా ఉద్యోగులను, స్కిల్డ్ లేబర్‌ను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ పైనే దృష్టి సారించకుండా... ఇంకా చాలా రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగరేణి ప్రాంతం మందమర్రిలో జర్మన్ నేర్పిస్తున్నామని.. వారిలో బీ2 లెవల్ వచ్చిందన్నారు. వారి కోసం రూ.25 లక్షల జీతం ఎదురుచూస్తోందని తెలిపారు. వీసా ఖర్చులను కూడా సగం వరకూ ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. విదేశాలకు వెళ్తే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదు

22ఏ నిషేధిత భూముల జాబితాలో ప్రైవేటు భూములు చేరుతున్న అంశంపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. 22ఏను అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని స్పష్టం చేశారు. దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. 22ఏ జాబితాలో భూమి ఉందనే కారణంతోనే దరఖాస్తును తిరస్కరించవద్దని మంత్రి సూచించారు. అసలు ఆ భూమి నిషేధిత జాబితాలోకి ఎలా వచ్చిందో పరిశీలించాలని చెప్పారు. సంబంధిత రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిజమైన భూ హక్కుదారులకు న్యాయం చేస్తూనే ప్రభుత్వ భూములను కాపాడాలని సూచించారు. నిషేధిత భూముల అంశంపై రాష్ట్ర సచివాలయంలో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, సబ్ రిజిస్ట్రార్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులు, ఫిర్యాదులపై అధికారులను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలపై ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసేందుకు త్వరలో టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. 22ఏ భూముల విషయంలో నిబంధనల పేరుతో ప్రజలకు అనవసర ఇబ్బందులు కలిగించకుండా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు.

# ఎన్‌టీఏ పై రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం

యూజీసీ-నెట్ పరీక్ష నిర్వహణలో ఎన్‌టీఏ లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. "ఎన్‌టీఏ తప్పు చేస్తోంది.. దానికి విద్యార్థులు శిక్ష అనుభవిస్తున్నారు" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి పరీక్షకు సిద్ధమైన విద్యార్థులు.. మళ్లీ దాని కోసం సమయం, డబ్బు ఖర్చు చేయాల్సి వస్తోందని అన్నారు. విద్యార్థుల విలువైన సమయాన్ని ఎన్‌టీఏ వృథా చేస్తోందని విమర్శించారు. జూన్ 22 నుంచి 30 మధ్య సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ యూజీసీ-నెట్ పరీక్షలు జరిగాయని రాహుల్ గుర్తుచేశారు. దాదాపు రెండు నెలల తర్వాత ఈ మూడు పరీక్షలను రద్దు చేయడం ఏంటని ప్రశ్నించారు. ప్రశ్నపత్రాల్లో తప్పులు చేయడమే కాకుండా.. గతంలో అడిగిన ప్రశ్నలను మళ్లీ ఇచ్చారని ఆరోపించారు. పరీక్ష కోసం దరఖాస్తు చేసి, ఫీజులు కట్టి, దూర ప్రాంతాల్లోని పరీక్ష కేంద్రాలకు వెళ్లిన వేలాది మంది అభ్యర్థులు ఇప్పుడు సెప్టెంబర్‌లో మళ్లీ పరీక్ష రాయాల్సి వస్తోందని పేర్కొన్నారు. "ఇది విద్యార్థులకు పరీక్ష మాత్రమే కాదు. వారి డబ్బు, సమయం, మానసిక ప్రశాంతతను కూడా దెబ్బ తీస్తోంది. చివరకు ఉద్యోగం కూడా దక్కడం లేదు" అంటూ రాహుల్ విమర్శించారు. కోటా, డెహ్రాడూన్, ప్రయాగ్‌రాజ్‌లో తాను విద్యార్థులతో మాట్లాడినప్పుడు కూడా ఇదే విషయాన్ని చెప్పానని తెలిపారు. దేశంలో విద్యా వ్యవస్థ కంటే విద్యార్థుల నుంచి డబ్బు, సమయం పిండుకునే వ్యవస్థగా పరిస్థితి మారిందని ఆరోపించారు. అసలు ప్రశ్నకు ఎన్‌టీఏ సమాధానం చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు. పరీక్షకు ముందే ప్రశ్నపత్రాలు లీకయ్యాయా? అని ప్రశ్నించారు. పరీక్షల్లో వరుసగా తప్పులు జరుగుతున్నా బాధ్యులపై చర్యలు ఎందుకు ఉండటం లేదని నిలదీశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మొదటి అడుగు మాత్రమేనని, ఎన్‌టీఏ ఉన్నతాధికారులూ బాధ్యత వహించాలని అన్నారు. సెప్టెంబర్‌లో మళ్లీ పరీక్ష రాయనున్న విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాహుల్ చెప్పారు. తప్పు విద్యార్థులది కాదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామని పేర్కొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే భారీ కుట్ర భగ్నం

పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతుతో కార్యకలాపాలు సాగిస్తున్న 'షాజాద్ భట్టి నెట్‌వర్క్' అనే ఉగ్రవాద ముఠాను పూర్తిగా నిర్మూలించినట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సోమవారం ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దేశంలో విధ్వంసక దాడులు చేసేందుకు పన్నిన భారీ కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశాయని, ఈ క్రమంలో 14 రాష్ట్రాల్లో 200 మందికి పైగా నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు అమిత్ షా సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వివరాలను వెల్లడించారు. భద్రతా బలగాలు సమన్వయంతో చేపట్టిన ఆపరేషన్ల ద్వారా ఈ నెట్‌వర్క్‌ను ఛిన్నాభిన్నం చేసినట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదంపై నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న జీరో టాలరెన్స్ విధానానికి ఈ విజయమే నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ఆగస్టు 12వ తేదీన దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ ఆపరేషన్?లలో మొత్తం 253 మందిని అదుపులోకి తీసుకోగా, 200 మందికి పైగా నిందితులను అధికారికంగా అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు 80కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 62మంది, హర్యానాలో 52, ఢిల్లీలో 51, పంజాబ్‌లో 44 మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి ఐఈడీలు, పాకిస్థాన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ముద్రలు కలిగిన గ్రెనేడ్లు, పిస్టళ్లు, మందుగుండు సామాగ్రితో పాటు గూఢచర్యం కోసం వినియోగించే రహస్య కెమెరాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. షాజాద్ భట్టి నెట్‌వర్క్, ప్రధానంగా గ్రెనేడ్, ఐఈడీలు, పెట్రోల్ బాంబు దాడులతో పాటు లక్షిత హత్యలకు కుట్ర పన్నుతున్నట్లు అధికారులు వివరించారు పోలీసు స్టేషన్లు, రక్షణ సంస్థలు, మతపరమైన ప్రదేశాలపై నిఘా ఉంచేందుకు ఈ ముఠా స్థానికులకు భారీగా నగదు చెల్లించిందని ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

# ఇద్దరు భారతీయులకు పాక్ అత్యున్నత పౌర పురస్కారం

ఇంటర్నెట్ డెస్క్: పాక్ అత్యున్నత పౌర పురస్కారం నిషాన్-ఏ-ఇంతియాజ్ ఇద్దరు భారతీయులకు దక్కింది. భారత్-పాక్ విభజన సమయంలో మహ్మద్ అలీ జిన్నా అనారోగ్యాన్ని అత్యంత గోప్యంగా ఉంచిన బాంబే డాక్టర్లు డా.జల్ రతన్ జీ పటేల్, డా. జల్ ధేభో కూలను తమ దేశ అత్యున్నత పౌర పురస్కారానికి ఎంపిక చేసినట్టు పాక్ మంత్రి ఎహ్సాన్ ఇక్బాల్ తాజాగా ప్రకటించారు. మరణానంతరం వారికి ఈ పురస్కారం దక్కింది. భారత్-పాక్ విభజనకు ప్రధాన కారకుడు జిన్నా అన్న విషయం తెలిసిందే. అయితే, విభజన సమయానికే ఆయనకు మరణం తథ్యమని ఆ ఇద్దరు డాక్టర్లు తేల్చారు. 1930ల్లోనే జిన్నా క్షయ వ్యాధి (టీబీ) బారినపడ్డారు. విభజనకు ముందు జిన్నాను పరీక్షించిన ఇద్దరు డాక్టర్లు ఆయన టీబీ ముదిరిపోయిందని తెలుసుకున్నారు. మరో ఏడాది-రెండేళ్లకు మించి జిన్నా బతకడం కష్టమనే నిర్ణయానికి వచ్చారు. అయితే, వృత్తిపరమైన నిబద్ధతను పాటిస్తూ ఈ విషయాన్ని వారు జిన్నా సన్నిహితులు మినహా మరెవ్వరికీ చెప్పలేదు. పేషెంట్ల ఆరోగ్య వివరాలను ఇతరులెవ్వరితో పంచుకోకూడదన్న నియమాన్ని డాక్టర్లు పాటిస్తారన్న విషయం తెలిసిందే. భారత జాతి పిత మహాత్మా గాంధీ, ప్రధాని నెహ్రూ, వైస్రాయ్ లార్డ్ మౌంట్ బ్యాటన్ వంటి దిగ్గజాలు సహా అప్పటి రాజకీయ ప్రముఖులు ఎవరికీ ఈ విషయం తెలియదని కోలిన్స్, లాపియర్‌లు తమ పుస్తకం ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్‌లో రాశారు. గాంధీ, నెహ్రూలకు ఆ విషయం తెలిసుంటే దేశ విభజన జరిగేదే కాదని అభిప్రాయపడ్డారు. 'జిన్నా అనారోగ్యం విషయం తనకు తెలిసుంటే చరిత్ర మరో మలుపు తిరిగుండేది. దేశ విభజనను నేను వాయిదా వేసుండేవాడిని. అసలు పాక్ ఏర్పాటై ఉండేదే కాదు' అని మౌంట్ బ్యాటన్ తమతో అన్నట్టు కోలిన్స్, లాపియర్‌లు తమ పుస్తకంలో పేర్కొన్నారు. 'అత్యంత కీలక సమయంలో ఆ డాక్టర్లు ఇద్దరూ వృత్తిపరమైన నిబద్ధత కనబరుస్తూ గొప్ప సేవలందించారు. వారు గోప్యత పాటించినందుకే పాక్ దేశ ఏర్పాటు సాధ్యమైంది' అని పాక్ మంత్రి ఎహ్సాన్ ఇక్బాల్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఇక వచ్చే ఏడాది జరగనున్న కార్యక్రమంలో అధికారికంగా వారికి ఈ అవార్డు ప్రదానం చేయనున్నారు. పాక్ ఏర్పాటైన ఏడాది తరువాత 1948 సెప్టెంబర్ 11న జిన్నా మరణించిన విషయం తెలిసిందే.

# 'దిమాగీ నక్సల్స్'పై రిజిజు వివరణ

'దిమాగీ నక్సల్స్'గా పరిగణించవచ్చని రిజిజు చెప్పారు. ఇక, వేర్పాటువాదులకు మద్దతు ఇచ్చేవారు, ఆర్టికల్ 370కి అనుకూలంగా నిలిచేవారు రెండో వర్గంలోకి వస్తారని పేర్కొన్నారు. దేశ సమైక్యతకు ముప్పు కలిగించే ఆలోచనలను ఆయన ఈ అంశాలతో ముడిపెట్టారు. ఈశాన్య రాష్ట్రాలను దేశంలోని మిగతా ప్రాంతాల నుంచి వేరు చేయాలని కోరుకునేవారు మూడో వర్గమని రిజిజు అన్నారు. సిలిగురి కారిడార్‌ను 'చికెన్ నెక్'గా పిలుస్తారు. పశ్చిమ బెంగాల్‌లోని ఈ ఇరుకైన మార్గమే ఈశాన్య ప్రాంతాలకు దేశంలోని మిగతా ప్రాంతాలతో ప్రధాన అనుసంధానం. దీన్ని విడదీయాలని కోరుకునే వారి గురించి రిజిజు ప్రస్తావించారు. ఆగస్టు 15న ఎర్రకోట నుంచి ప్రసంగించిన మోదీ.. అడవుల్లో సాయుధ నక్సలిజాన్ని అణచివేశామని చెప్పారు. అయితే మావోయిస్టు భావజాలం మరో రూపంలో కొనసాగుతోందని హెచ్చరించారు. అధికార వ్యవస్థలోకి చొరబడిన అలాంటి భావజాలాన్ని గుర్తించి ఒంటరి చేయాలని పిలుపునిచ్చారు. మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత పి. చిదంబరం స్పందిస్తూ తాను 'దిమాగీ నక్సల్'గా గర్విస్తున్నానని అన్నారు. దీంతో వివాదం మరింత ముదిరింది. కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి ఈ పదప్రయోగాన్ని తప్పుబట్టారు. మేధావులు, విమర్శకులను లక్ష్యంగా చేసుకునేందుకే ఇలాంటి పదాలు వాడుతున్నారని ఆరోపించారు. సీపీఐ(ఎంఎల్) నేత దీపాంకర్ భట్టాచార్య కూడా మోదీ వ్యాఖ్యలను విమర్శించారు.

# రాహుల్ గాంధీ ఆస్తుల కేసులో కేంద్రానికి సుప్రీంకోర్టు కీలక ప్రశ్న..

కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తుల కేసు విచారణలో భాగంగా కేంద్ర దర్యాప్తు సంస్థలు (సీబీఐ, ఈడీ), కేంద్ర ప్రభుత్వంపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంలో సీబీఐ, ఈడీ విచారణకు ఆదేశిస్తూ లక్నో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. విచారణ సందర్భంగా కేంద్రం తరఫున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు స్పందిస్తూ... ఈ కేసులోని ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని, ఇది ఆదాయానికి మించిన ఆస్తుల కిందకు వస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు ధర్మాసనం... "ఆరోపణలు అంత తీవ్రమైనవే అయితే మీ దర్యాప్తు సంస్థలు ఇన్నాళ్లూ ఎందుకు ఊరుకున్నాయి? దర్యాప్తు లేదా విచారణ ప్రారంభించడానికి కోర్టుల నుంచి ఒత్తిడి లేదా ఆదేశాలు వచ్చే వరకు ఎందుకు వేచి చూశాయి? చట్టప్రకారం మీకున్న స్వయంప్రతిపత్తి అధికారాలతో సొంతంగా ఎందుకు చర్యలు తీసుకోలేదు?" అని ప్రశ్నించింది.

# తెలంగాణలో 'సర్' ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల..

తెలంగాణలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సోమవారం వివరాలు వెల్లడించారు. సర్‌కు ముందు రాష్ట్రంలో 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గడువులోగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించిన 2,64,87,214 మంది పేర్లతో ముసాయిదా జాబితా రూపొందించినట్లు చెప్పారు. మొత్తం ఓటర్లలో 78.03 శాతం మంది పేర్లు ముసాయిదా జాబితాలో ఉన్నాయని సుదర్శన్ రెడ్డి తెలిపారు. మరోవైపు 73 లక్షల మంది ఓటర్లు ఏఎస్‌బీ (అబ్సెంట్, షిఫ్టెడ్, డూప్లికేట్) జాబితాలో ఉన్నట్లు చెప్పారు. అన్‌మ్యాప్డ్ జాబితాలో ఉన్న 92 లక్షల మందికి నోటీసులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. నోటీసులు అందుకున్నవారు తమ వివరాలపై వివరణ ఇచ్చేందుకు సెప్టెంబర్ 16 వరకు గడువు ఉంటుందని తెలిపారు. ఈ నోటీసులను బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) పోస్టు ద్వారా పంపించనున్నట్లు చెప్పారు. తమ పేరు జాబితాలో లేకపోయినా అర్హత ఉన్నవారు ఫారం 6ఏ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు.

# రేవంత్ ఇల్లు కూడా నిషేధిత జాబితాలో ఉంది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం కూడా నిషేధిత ఆస్తుల జాబితాలో ఉందని, దానిని ఆ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం తెరవెనుక ప్రయత్నాలు చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సోమవారం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి నివాసానికే ఈ పరిస్థితి ఎదురైతే, ఇక సామాన్య ప్రజల గతి ఏమిటి?" అని ప్రశ్నించారు. అసలు ఏ ప్రాతిపదికన ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చారో విచారణ జరపాలని, ఆ జాబితాలో ఉన్న ఆస్తులు పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని కోరారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం స్పష్టమైన కాలపరిమితిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితాకు సంబంధించి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినప్పటికీ, ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం రావడం లేదని ఆయన విమర్శించారు.

# సంపాదకీయం

## తప్పిపోవాల్సిన అడవిదారులు



మేరీ ఆలివర్ అన్న అమెరికన్ కవయిత్రి నా ప్రపంచంలోకి వచ్చింది బహుశా ఈ ప్రశ్నతోనే. జీవించామనడానికి ఈమె లెక్కలేమై ఉంటాయన్న కుతూహలమొకటి నన్నామె కవిత్వంలోకి లాక్కుపోయి 'ఙవజశీఆశీఅం' దగ్గర వదిలేసింది. 'డివోషన్స్' 450 పేజీల కవిత్వం. పెంగ్విన్స్ ప్రచురణ. ఐదు దశాబ్దాలకు పైగా రాసుకున్న తన కవిత్వంలో నుండి, ఆలివర్ తానే స్వయంగా ఎంపిక చేసుకున్న కవితల సంకలనం. ముద్దగా పూసిన పూవులమధ్యలో మత్తుగా వినపడే ఊపిరి రాగం, పిట్టల పాటల్లో నుండి ఉదయాలకందే ఉత్సాహం, ఆకాశపు మెత్తనికాంతిలో నుండి మనసు పొందగలిగే శాంతి ఎలా ఉంటాయో తెలిసి కూడా, మనిషి ఇలాగే నాలుగు గోడల మధ్యా బందీగా మనగలిగేవాడా అన్న ప్రశ్న ఒకటి పదే పదే పాఠకుడి లోపల కదలాడేలా చేసే కవిత్వం మేరీ ఒలివర్‌ది. ఈ 'డివోషన్స్'లో ఉన్నదంతా ఆ నాలుగ్గోడల బయటి ప్రపంచం. '' చూసిన కన్నులు పిండుకున్న వెలుగుల సారం. నియమం తప్పకుండా పాటించిన స్పిరిచువల్ ప్రాక్టీస్‌లో అనివార్యంగా దొర్లిన బ్రతుకు రహస్యం. ఈ కవిత్వంలో మళ్ళీ మళ్ళీ ఎదురుపడే అడవిదారులతో మమేకమయ్యే కొద్దీ అర్థమయ్యేదిదే: ఇది ప్రకృతికి పూటకింతగా రాసుకున్న ప్రేమలేఖ. పిట్టలతో కలిసి పాడుకున్న ప్రార్థనాగీతం. వికటించే ప్రమాదం లేని పసరు వైద్యం. రోమియో జూలియట్ ఓ వెన్నెల రాత్రిలో కలుసుకోవాలని అనుకున్నారనుకుందాం. అందులో ఒకరు ఆలస్యమయ్యో భయపడో ఇంకెక్కడో వేరే పనిలో మునిగిపోయో అనుకున్నవేళకి రాలేదే అనుకుందాం. అప్పుడు వాళ్ళ మధ్య రొమాన్స్ మొదలయ్యే వీలుందా? -- తన ని ఆలివర్ అడిగిన మొదటి ప్రశ్న ఇది. కవిత్వం కూడా ఒక లవ్ అఫైర్ లాంటిదేనని, కవి అన్నవాడు ముందుగా కాపాడుకోవాల్సింది కవిత్వం తనను సమీపించగల ఏకాంతసమయాన్ననీ చెప్తుంది ఆలివర్. ఆమె స్వయంగా యాభై యేళ్ళకు పైగా కవిత్వం రాసింది. అన్నేళ్ళూ ఆ కవితాధార కొనసాగడానికి ఆమెకు సాయపడింది-- ఉదయపు నడక. ప్రతిరోజూ ఒకే వేళకి నడకకు వెళ్ళేదట. చూసిన వింతలు, తోచిన ఊహలు, అన్నీ తను వెంటతీసుకెళ్ళే నోట్‌బుక్‌లో రాసుకుని, ఇంటికొచ్చాక దిద్దుకునేదట. "నాలుగ్గోడల మధ్య నాకు ఉక్కపోత" అని చెప్పుకుంటుంది ఇంటర్వ్యూలలో. బహుశా అందుకే ఎన్ని వందల కవితలు రాసినా, ఎప్పుడూ ఎక్కడా ఇన్‌డోర్ వాతావరణం చూపించే ప్రయత్నం చెయ్యలేదు. కాస్త ఆగమని, ఆగి చూడమని, మళ్ళీ మళ్ళీ చూడమని, ఇంకాస్త శ్రద్ధగా చూడమని, వినమని చెప్పడం ఆలివర్ కవితల్లో చాలా చోట్ల కనపడే సంగతే. ఆమె కవిత్వమంతా, జీవితపర్యంతం, చుట్టూ ఉన్న ప్రపంచం పట్ల శ్రద్ధను అలవరచుకోవడం కోసం చేసిన సాధనలానే ఉంటుంది. బహుశా అందుకే, వినడమొక ప్రార్థన అని కూడా రాయగలిగింది. ఇసుకను చీల్చి వినండి, అక్కడొక నది పాట వినపడుతుందని రాసిందొక చోట. ఒళ్ళంతా పాట చేసుకున్నట్టు రాత్రంతా సంగీతం వినిపించే చిమ్మెట్లపైన ఆమెకొక ఆరాధన. మామిడిపిట్టలంటారు, పసుపు నలుపు రంగుల్లో ఉండే చిన్నపిట్టలవి-- అవి జట్లుగా అటూ ఇటూ చేరి కచేరీ పెడుతుంటే, ఆగి వినమని ప్రాథేయపడుతుంది. గెలవడం కోసం కాదు, లతో పాడుకుంటాయి కదా –– వాటిని అనుభవించడం కోసం ఆ సంగీతంలో మునిగితేలమంటుంది. ' (కేవలం బ్రతుకు స్పృహను అందుకోవడం కోసం, ఈ కొత్త ఉదయంలో, ఈ పగిలిన ప్రపంచంలో....). ఇంకాస్త సహనం సాధించాలన్నదే, ఇంకాస్త శ్రద్ధగా లోకాన్ని గమనించాలన్నదే తన కోరికని చెప్పు కునే ఈ కవయిత్రి, ప్రతి దృశ్యాన్ని నిశితంగానే గమనిస్తుంది. కానీ ఆమె పట్టుకున్నది నిశితమైన చూపుకి దొరికే "థ్రిల్" లాంటిది మాత్రమే కాదు, ఆమె ఆసక్తి మామూలు కళ్ళు పట్టుకోలేకపోయే సూక్ష్మసౌందర్యాల గురించి మాత్రమే కాదు, ఎక్కడ ఒక ప్రాణం కొట్టుకుంటూ దాక్కుంటుందో, ఎక్కడ చచ్చుబడిన ప్రాణం కూడా ప్రాణవాయువందినట్లు ఉలికిపడుతుందో, ఎక్కడ నరాల్లోకి బలమేదో పాకినట్టు తీవెలు పచ్చగా ఉబికి అల్లుకుంటాయో వాటిని చూడటం తెలుసు ఆలివర్‌కి. ఆ జీవశక్తి, ఆమె పదాల్లోని బలం. '' అన్న ఆమె రాతల వెనుక, జీవితం వెనుక, ఊనికగా ఉన్నది ప్రకృతే. విశ్వసనీయత కోసం కవిత్వంలో వివరాలు గుప్పించడం వల్ల అన్నిసార్లూ ప్రయోజనముండదు. కవులైనా పాఠకులైనా తోచినన్ని వివరాలు దండుకున్నాక వాటన్నిటినీ కలుపుకునే కొలాజ్‌లో లీలగా కదలాడే ఉద్వేగమే ఆఖరి ముద్రగా మనసులో మిగిలిపోతుంది. ఆలివర్ కవితల్లో కనపడే ఆ ఉద్వేగం, ఆ ఆఖరి ముద్ర, చాలా సాత్వికమైనది. ఆమె తన వివరాలతో భయం కలిగించదు. వెరపు పుట్టించదు, కోరిక రేకెత్తించదు. ఆమె చూపులో అవ్యాజమైన కరుణ, వ్యక్తీకరణలో డివైన్ లవ్ వెల్లడవుతూ ఉంటాయి. పిట్టలైనా పువ్వులైనా దేన్నైనా సరే, కేవలం వాటినలా చూసినందుకు సంతోషం. అవట్లా ఉన్నందుకు తృప్తి. ఈ సత్వగుణం ఆమె కవిత్వపు ప్రధానమైన లక్షణం. ఇది మామూలుగా సాహిత్యలోకంలో ఎదురుపడే "కవిచూపు" కాదు.

# కులాల లెక్కలు తీయనున్న కేంద్ర ప్రభుత్వం!






కేంద్ర హోంశాఖ జనగణన 2027నోటిఫికేషన్ విడుదల

**తొలిసారిగా డిజిటల్ ద్వారా జనాభా సేకరణ?**

జనగణనకు సెన్సస్
మేనేజ్ మెంట్ మానిటరింగ్ సిస్టమ్!
అడగాల్సిన 40 ప్రశ్నలు? కేంద్ర ప్రభుత్వం నోటిఫై!
రిజిస్ట్రార్ జనరల్ రూపొందించిన ప్రశ్నలలో కొన్ని?
11,718.24 కోట్ల అంచనా వ్యయంతో జనగణన2027
పదేళ్లకు ఒకసారి జరిపే లెక్కలు కోవిడ్ కారణంగా వాయిదా?

**వ్యక్తిగత సమాచారానికి చట్టబద్ధ రహస్య రక్షణ?**

కేంద్ర హోంశాఖ జనగణన 2027 నోటిఫికేషన్ విడుదల చేసింది. 40 ప్రశ్నలతో డిజిటల్ పద్ధతిలో తొలిసారి సమగ్ర కుల గణన. వివరాలు మరియు మైలురాళ్లు.

దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనగణన-2027 పై కేంద్ర హోంశాఖ కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో తొలిసారిగా జనాభా లెక్కలతోపాటే సమగ్ర కుల గణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. జనగణనలో పౌరులను అడిగే 40 ప్రశ్నలతో కూడిన జాబితాను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నోటిఫై చేసింది. జనగణన ప్రశ్నావళిలోని 10వ ప్రశ్నగా ఎస్సీ, ఎస్టీ, కులానికి సంబంధించిన వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేక అవకాశం కల్పించారు.

ప్రజల వద్దకు వెళ్లే గణన అధికారులు వారు తెలియజేసే కులాన్ని నమోదు చేస్తారు. ఈ ప్రక్రియ తొలుత మంచు కురిసే ప్రాంతాలలో ప్రారంభం కానున్నదని రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ కుమార్ నారాయణ్ వెల్లడించారు. హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్, ఉత్తరాఖండ్, లద్దాఖ్‌లతో పాటు కొన్ని ప్రాంతాల్లో సెప్టెంబర్ 1 నుంచి జనాభా లెక్కింపు జరగనుంది.

తొలిసారిగా డిజిటల్ ద్వారా
లెక్కల జనాభా సేకరణ?

దేశంలోనే తొలిసారిగా యాప్‌లు, డిజిటల్ సాధనాల ద్వారా జనాభా లెక్కల సేకరణ చేపట్టనున్నారు. జనాభా గణన సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు జరుగుతున్నా అంతకుముందే, ఆగస్టు 17 నుంచి 31 వరకు ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే సదుపాయాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించింది.

**జనగణనకు సెన్సస్ మేనేజ్‌మెంట్ మానిటరింగ్ సిస్టమ్!**

ప్రజలు తమ వ్యక్తిగత, కుటుంబ సమాచారాన్ని ఆన్‌లైన్ ద్వారా సమర్పించేందుకు ఉపయోగపడే సెల్ఫ్ ఎన్యూమరేషన్ పోర్టల్‌ను, జనగణనకు సంబంధించి పరిపాలనా పరమైన పర్యవేక్షణకు సాయపడే సెన్సస్ మేనేజ్‌మెంట్ మానిటరింగ్ సిస్టమ్‌ను కేంద్రం అందుబాటులోకి తీసుకువచ్చింది. దేశంలో జరుగుతోన్న జనగణనలో యువత చురుగ్గా పాల్గొనాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. జనగణన విషయంలో ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది అంటూ సూచించారు.

జనగణన క్రమంలోనే

**అడగాల్సిన 40 ప్రశ్నలు? కేంద్ర ప్రభుత్వం నోటిఫై!**

జనగణన క్రమంలోనే జనగణనలో అడగాల్సిన 40 ప్రశ్నలను కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. వీటిలో కులం, కోవిడ్ టీకా వేయించుకున్న ప్రదేశం వంటి అంశాలు ఉన్నాయి. మహిళలు, పురుషుల లెక్కింపుతో పాటు కులం, ఉపకులాలను లెక్కించి జాబితా రూపొందించనున్నారు.

**రిజిస్ట్రార్ జనరల్ రూపొందించిన ప్రశ్నలలో కొన్ని?**

1.జన్మస్థలం, ప్రస్తుత నివాస స్థలం, వలసకు కారణం
2.ప్రస్తుతం ఉన్న ప్రదేశంలో ఎంత కాలం నుంచి ఉంటున్నారు?
3.వ్యక్తి వైవాహిక స్థితి షెడ్యూల్డ్ కులం, షెడ్యూల్డ్ తెగ, మాతృభాష
4.అక్షరాస్యతతో పాటు డిజిటల్ అక్షరాస్యత స్థితి
5.ఉద్యోగం కోసం వెతుకుతుంటే ఎలాంటి పనికోసం వెతుకుతున్నారు
6.వివాహిత, వితంతువు, విడాకులు తీసుకున్న మహిళలకు సంబంధించి
7.బ్యాంకు ఖాతాలు, పాస్‌పోర్టు డ్రైవింగ్ లైసెన్స్ వివరాలు

11,718.24 కోట్ల అంచనా వ్యయంతో జనగణన2027

మొత్తం రూ.11,718.24 కోట్ల అంచనా వ్యయంతో జనగణన-2027ను రెండు దశల్లో నిర్వహించనున్నారు. తొలి దశలో 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య గృహాల నమోదు, వసతులకు సంబంధించిన వివరాల సేకరణ చేపట్టారు. రెండో దశలో 2027 ఫిబ్రవరిలో జనాభా, విద్య, ఉపాధి, కులానికి సంబంధించిన వివరాల సేకరణ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. జనగణనలో పౌరులు అందించే వ్యక్తిగత వివరాలకు చట్టపరమైన రక్షణ కల్పించారు.

**వ్యక్తిగత సమాచారానికి చట్టబద్ధ రహస్య రక్షణ?**

సెన్సస్ యాక్ట్, 1948లోని సెక్షన్ 15 ప్రకారం పౌరుల వ్యక్తిగత సమాచారానికి పూర్తి చట్టబద్ధ రహస్య రక్షణ ఉంటుంది. తాజా జనాభా లెక్కల్లో భాగంగా తొలిసారి కులం వివరాలు సేకరిస్తున్నప్పటికీ అడిగే ప్రశ్నల్లో కులాల జాబితా ఏదీ ఉండే అవకాశం లేదు. ప్రజలు ఇచ్చే సమాధానాన్ని నేరుగా నమోదు చేస్తారని అధికార వర్గాల ద్వారా తెలిసింది. గత ఏడాది ఏప్రిల్ 30న కులాల వారీ జనాభా వివరాలు సేకరించాలని ప్రధాని మోదీ నేతృత్వంలోని కేబినెట్ సమావేశం తీర్మానించిన సంగతి తెలిసిందే.

**పదేళ్లకు ఒకసారి జరిపే లెక్కలు కోవిడ్ కారణంగా వాయిదా?**

కాగా పదేళ్లకు ఒకసారి జరిపే జనాభా లెక్కలు వాస్తవానికి 2021లోనే మొదలు కావాల్సి ఉన్నా అప్పట్లో కోవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడింది. కాగా జనాభా లెక్కల్లో భాగంగా కులాల వివరాలు కూడా సేకరించాలనుకుంటున్న కేంద్ర ప్రభుత్వ ఉద్దేశాలపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఆక్షేపణ తెలిపింది.

కులాల జాబితా ఆధారంగా కాకుండా స్పందనలను మాత్రమే నమోదు చేయడం అనుమానాలు రేకెత్తిస్తోందని విమర్శించారు. ఈ అంశంపై అధికార పక్షం ఏ రాజకీయ పార్టీతోనూ చర్చించలేదని ఆరోపించింది. బిహార్, తెలంగాణల్లో మాదిరిగానే సిద్ధంగా ఉన్న కులాల జాబితా సాయంతో జనాభా లెక్కలు నిర్వహిస్తారని ఆశించామని అందుకు భిన్నంగా జరుగుతూండటం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా గత ఏడాది ప్రధాని మోదీకి రాసిన లేఖలో తెలంగాణ మోడల్‌ను అనుసరించాలని, అన్ని రాజకీయ పార్టీటలతో చర్చించాలని కోరారని, ప్రభుత్వం వీటిని పట్టించుకోలేదని విమర్శించారు.

# ఆకలి రాజ్యం..ఆధిపత్య వర్గాల భోజ్యం...!

ఒక వైపు ఆకాశాన్ని తాకే భవనాలు..మరోవైపు కనీసం రెండు పూటలా భోజనం దొరకని కుటుంబాలు.ఒక వైపు కోట్ల రూపాయల ఆస్తులు,విలాసవంతమైన జీవితం...మరోవైపు రోజంతా కష్టపడినా ఇంట్లో పొయ్యి వెలిగించలేని పరిస్థితి.ఇదేనా మనం నిర్మించుకున్న అభివృద్ధి సమాజం? ఆకలి ఎవరిది? సంపద ఎవరిది? అవకాశాలు ఎవరి చేతుల్లో ఉన్నాయి? ఆకలి కేవలం ఆహారం లేకపోవడం కాదు.ఉపాధి లేకపోవడం,నాణ్యమైన విద్య అందకపోవడం,వైద్యం అందుబాటులో లేకపోవడం,భూమి లేదా ఆస్తి లేకపోవడం,సామాజిక భద్రత లేకపోవడం...ఇవన్నీ కలిసినప్పుడు పేదరికం ఒక తరానికి మాత్రమే కాకుండా తరతరాలకు సంక్రమించే పరిస్థితి ఏర్పడుతుంది.సమాజంలో ప్రతి ఒక్కరికీ అవకాశాలు సమానంగా ఉన్నాయని చెప్పడం సులభమే. కానీ,ఆ అవకాశాలను అందుకునే స్థాయిలో అందరూ ఉన్నారా? ఒక కుటుంబానికి తరతరాలుగా ఆస్తి, విద్య, పరిచయాలు,ఆర్థిక భద్రత ఉంటే...మరో కుటుంబం రోజువారీ కూలీపై ఆధారపడి జీవిస్తుంటే, ఇద్దరినీ ఒకే ప్రారంభ రేఖపై నిలబెట్టినట్టు ఎలా చెప్పగలం?ఇక్కడే ఆర్థిక అసమానత అనే అసలు ప్రశ్న మొదలవుతుంది.

ఆకలితో ఉన్నవాడికి పెదపెద్ద అభివృద్ధి గణాంకాలు కడుపు నింపవు.నిరుద్యోగ యువకుడికి ప్రకటనల్లో కనిపించే అవకాశాలు ఉద్యోగంగా మారవు.పేద కుటుంబంలోని పిల్లవాడికి ఖరీదైన విద్య అందుబాటులో లేకపోతే అతని ప్రతిభకు కూడా పరిమితులు ఏర్పడతాయి.అయితే దీనికి ఒక కులాన్ని మొత్తం బాధ్యురాలిగా చేయడం సరైన పరిష్కారం కాదు. ఆధిపత్యం అనేది కేవలం కులంతో మాత్రమే ఏర్పడదు,ఆస్తి,ఆర్థిక శక్తి, విద్య,రాజకీయ ప్రభావం,అధికార సంబంధాలు కూడా సమాజంలో ఆధిపత్యాన్ని నిర్ణయిస్తాయి.అదే సమయంలో చారిత్రకంగా కొన్ని సామాజిక వర్గాలకు అవకాశాలు ఎక్కువగా,మరికొన్ని వర్గాలకు తక్కువగా లభించిన వాస్తవాన్ని కూడా విస్మరించలేం.అందుకే ప్రశ్న ఒక వర్గాన్ని ద్వేషించడం గురించి కాదు.అవకాశాలు ఎందుకు సమానంగా లేవు? సంపద ఎందుకు కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతోంది? పేదరికం ఎందుకు తరతరాలుగా కొనసాగుతోంది? అనే ప్రశ్నలను అడగడం గురించి.ప్రభుత్వాలు పేదరిక నిర్మూలన,ఉపాధి,విద్య, ఆరోగ్యం,ఆహార భద్రత కోసం పథకాలు అమలు చేస్తున్నాయి. కానీ,పథకాలు కాగితాలపై ఉండటం సరిపోదు.అవి నిజంగా అవసరమైన వ్యక్తికి చేరుతున్నాయా? మధ్యవర్తిత్వం, అవినీతి,రాజకీయ జోక్యం,అనర్హులకు ప్రయోజనాలు వంటి సమస్యలు ఉన్నాయా? అన్నది నిరంతరం పరిశీలించాలి.

సమాజంలో ఒక మనిషి సంపన్నుడిగా ఉండటం తప్పు కాదు.సంపద సృష్టించడం కూడా తప్పు కాదు.కానీ,ఒకరి సంపద పెరుగుతున్న కొద్దీ మరొకరి జీవితం మరింత అసురక్షితంగా మారితే...ఆ అభివృద్ధి నమూనాను ప్రశ్నించాల్సిందే.దేశ ప్రగతి అంటే కేవలం కొందరి సంపద పెరగడం కాదు.చివరి వరుసలో ఉన్న మనిషి జీవిత ప్రమాణం మెరుగుపడటమే నిజమైన అభివృద్ధి.ఆకలి ఉన్న మనిషికి గౌరవం కావాలి.పని చేసే చేతికి న్యాయమైన వేతనం కావాలి. పేద పిల్లవాడికి నాణ్యమైన విద్య కావాలి.అనారోగ్యానికి గురైన కుటుంబం వైద్యం కోసం అప్పులపాలు కాకుండా ఉండాలి. యువతకు కేవలం హామీలు కాకుండా గౌరవప్రదమైన ఉపాధి కావాలి.ఆకలి రాజ్యంగా మారకూడదు.సంపద కొద్దిమందికే భోజ్యంగా మారకూడదు.సమాజం ముందున్న అసలు లక్ష్యం పేదవాడిని శాశ్వతంగా పేదవాడిగానే ఉంచి సహాయం చేయడం కాదు...అతను తన కాళ్లపై తాను నిలబడేలా అవకాశాలు కల్పించడం.కులం,మతం,ప్రాంతం,రాజకీయ అనుబంధం ఏదైనా కావచ్చు.ఆకలి మాత్రం అందరికీ ఒకటే.గౌరవంగా జీవించాలనే కోరిక కూడా అందరిదీ.అందుకే మనం ఆలోచించాల్సింది,అడగాల్సింది ఒక్కటే..."ఎవరు ఆకలితో ఉన్నారు? ఎందుకు ఆకలితో ఉన్నారు? ఆ ఆకలిని శాశ్వతంగా ఎలా తొలగించాలి?" దీనికి సరైన సమాధానం వచ్చిన రోజే..అదే నిజమైన సామాజిక న్యాయం,అదే అసలైన సమానత్వం,అదే ప్రజాస్వామ్యానికి అసలు అర్థం.

# ప్రైమ్ ఫిన్‌టెక్ అసోసియేట్ నూతన కార్యాలయం ప్రారంభం

( ఆగస్టు -17- హంసకలం వార్త )కూకట్‌పల్లి:

భాగ్యనగర్ కాలనీలోని సాయిబాబా ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన ప్రైమ్ ఫిన్‌టెక్ అసోసియేట్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. సంస్థ నిర్వాహకులు బాబు కోడపర్తి, ఆనంద్ ఖద్కా ఆహ్వానం మేరకు రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన ఆర్థిక సేవలను సులభతరంగా, పారదర్శకంగా అందించడంలో ఇటువంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వ్యక్తిగత రుణాలు, గృహ రుణాలు, ఆస్తిపై రుణాలు, కార్ లోన్లు, వ్యాపార రుణాలు తదితర ఆర్థిక సేవలను ప్రజలకు అందుబాటులోకి





తీసుకురావడం ద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కొత్తగా ప్రారంభమైన ప్రైమ్ ఫిన్‌టెక్ అసోసియేట్ కార్యాలయం వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధిస్తూ, వినియోగదారుల నమ్మకాన్ని పొందుతూ మంచి పేరు సంపాదించాలని ఆయన ఆకాంక్షించారు. సంస్థ నిర్వాహకులు బాబు కోడపర్తి, ఆనంద్ ఖద్కాలకు అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్ వ్యాపార ప్రస్థానం విజయవంతంగా సాగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, సిబ్బంది, మిత్రులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# జయ జయహే తెలంగాణ- వందేమాతరం నృత్యాలకు ట్రెడిషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సొంతం



**-వేలాదిమంది చిన్నారుల నృత్య గీతాలాపనతో మారుమోగిన లలిత కళాతోరణం**

**-జయ జయహే తెలంగాణ, వందేమాతరం గీతాలాపనలు.**

**-వందలాది వీణలతో వీనుల విందైన సంగీతం**

**-అతిథులను ఆకట్టుకున్న చిన్నారుల పెయింటింగ్స్.**

**-ట్రెడిషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ సొంతం.**

( ఆగస్టు - 17- హంస కలంవార్త )

తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ మరియు సంగీతిక కళానిలయం సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన తెలంగాణ తల్లికి వందనం భరతమాతకు అభివందనం అనే కార్యక్రమం హైదరాబాద్ లలిత కళాతోరణం లో విందుగా జరిగింది, వేలాది మంది చిన్నారులు జయ జయహే తెలంగాణ గీతానికి నృత్యాన్ని అందించారు అదేవిధంగా వందేమాతరానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అదేవిధంగా భారత స్వాతంత్రానికి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వందేమాతరం అంటూ గీతాన్ని ఆలపిస్తూ చిన్నారులు తమదైన శైలిలో నృత్యాలు చేశారు దృశ్యాన్ని చూసిన సబికులు మంత్రముగ్ధులయ్యారు. వేలాది మంది ఒకే వేదికపై ఒకే టైంలో నృత్యం చేసినందుకుగాను ప్రముఖ సంస్థ ట్రెడిషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లలో ఈ కార్యక్రమాన్ని రికార్డ్ కు ఎంపిక చేసింది. లలిత కళాతోరణం అధ్యంతం ప్రొద్దున నుండి సాయంత్రం వరకు ఒక కళా జాతరను తలపించింది. తమ చిన్నారులు వేదికపై నృత్యాలు చేస్తుంటే వారి తల్లిదండ్రుల సంతోషం అంతుపట్టలేదు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని చిన్నారులకు పెయింటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు చిన్నారులు వారి చిన్ని చిట్టి చేతులతో చాలా చక్కనైన బొమ్మలు గీశారు. సభ మొదటి సెషన్లో సంగీత గీతాలు దాదాపు 50 జాతీయ




గీతాలను ఆలపించారు, మధ్యాహ్నం తర్వాత 40 జాతీయ గీతాలకు నృత్య ప్రదర్శనలు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం పెట్టడం వల్ల చిన్నారులలో దేశం పట్ల రాష్ట్రం పట్ల భక్తి పెరుగుతుందని అన్నారు. రసమయి కళా సంస్థల అధినేత రాము మాట్లాడుతూ తెలంగాణ కళా జాగృతి అధినేత పద్మా వెంకటేష్ చేస్తున్న కృషిని కొనియాడారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు దరువు ఎల్లన్న మాట్లాడుతూ జయ జయహే తెలంగాణ పాడటం వల్ల రాష్ట్రానికి వందేమాతరం పాడడం వల్ల తెలంగాణ ఆంధ్ర చిన్నారులను ఏకం చేసి జాతీయ సమైక్యవాదాన్ని పెంపొందించినట్టుగా అనిపిస్తుంది అన్నారు. సలహా మండలి సభ్యులు దరువు అంజన్న మాట్లాడుతూ అందెశ్రీ



అందించిన రాష్ట్రీయ గీతానికి నిజమైన నివాళి నేడు లభించిందని అది తెలంగాణ జాతికి గర్వకారణం అని అదేవిధంగా వందేమాతర గీతాన్ని 150 సంవత్సరాల పాటు కొనియాడుతూ నేడు వేలాది మంది నృత్యం చేయడం హార్షించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా సాంఘితిక కళానిలయం అనిత ప్రియదర్శిని చాలా చక్కనైన వ్యాఖ్యానాన్ని అందించారు. ఇంత గొప్ప కార్యాన్ని అందించిన సంగీతిక కళానిలయం మరియు తెలంగాణ కళాజాగృతి సంస్థ అధ్యక్షులు అనిత ప్రియదర్శిని మరియు పద్మ వెంకటేశులను అతిథులు ఘనంగా సత్కరించారు వీరికి సహకరించిన రాందాస్ ని సన్మానించారు. అదేవిధంగా ఎంతో కృషిచేసి చిన్నారులలో ఉన్నటువంటి కళను వెలికి తీసి వారి ప్రతిభను లలిత కళల తోరణం లో ప్రదర్శించేలా చేసిన సంగీత నృత్య గురువులను ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించారు వారికి శాలువాలు మరియు జ్ఞాపికాను ఇచ్చి పొగడ్తలతో ముంచెత్తారు, కార్యక్రమంలో పాల్గొన్నటువంటి వేలాదిమంది కళాకారులకు సంస్థ సర్టిఫికెట్లను అందజేసింది.




# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలులో జాప్యంపై బీఆర్ఎస్ నిరసన

( ఆగస్టు -17- హంస కలంవార్త )

కూకట్‌పల్లి: నిరుపేద ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచన మేరకు కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ డివిజన్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ, గత ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నిరుపేద ఆడబిడ్డల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేసి లక్షలాది కుటుంబాలకు



ప్రయోజనం కల్పించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి ప్రజలను, ఆడబిడ్డలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు సైతం సకాలంలో చెక్కులు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ప్రభుత్వ ఆస్తులు, స్థలాలను విక్రయిస్తూ, మరోవైపు పింఛన్లలో కోతలు విధిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వానికి ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శిరీష బాబురావు, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, జనరల్ సెక్రటరీ రాజేష్ రాయ్, వెంకటేష్ చౌదరి, పాతూరు గోపి, సాయి శ్రీనివాస్, పవన్, ఉపేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాంబాబు నాయుడు, తులసీ రెడ్డి, వలవల నాయుడు, మాతంగి మల్లేష్‌తో పాటు మహిళా నాయకులు భారతి, లత, రమాదేవి, బేగం, పద్మ, హేమ, మణి, ఇందిరా, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.



# నాళా అభివృద్ధి పనులకు ఇబ్బందులు లేకుండా చర్యలు: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

( ఆగస్ట్-17- హంస కలం వార్త )

కూకట్‌పల్లి: బాలాజీనగర్ డివిజన్ ప్రగతినగర్ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వసుంధర అపార్ట్‌మెంట్ వద్ద నాళాను పరిశీలించారు. ఈ సందర్భంగా నాళా అభివృద్ధి పనుల కారణంగా స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రగతినగర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశించారు. అలాగే



స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుని నాళా అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. సమస్యను పరిశీలించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు అసోసియేషన్



సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, ప్రగతినగర్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో కాంగ్రెస్ బిఎల్ఎలు, సీనియర్ నాయకులకు సన్మానం



( ఆగస్టు-17- హంస కలంవార్త )

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు ఎస్ ఐ ఆర్ 2026 కార్యక్రమంలో పాల్గొన్న పేట్ బషీరాబాద్ డివిజన్, కుత్బుల్లాపూర్ డివిజన్, గణేష్ నగర్ డివిజన్, పద్మనగర్ డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఎ లకు, సీనియర్ నాయకులను నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కలిసి సన్మానించిన మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ సందర్బంగా ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పనిచేసిన బి ఎల్ ఏ లకు, సీనియర్ నాయకులకు, డివిజన్ అధ్యక్షులకు శుభాభినందనలు తెలియచేస్తూ, రానున్న రోజులలో కూడా నిబద్ధతతో పనిచేసి నూతన ఓటర్ల రిజిస్ట్రేషన్ కార్యక్రమం కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన నర్సారెడ్డి భూపతిరెడ్డి



( ఆగస్టు -17- హంస కలంవార్త )



కుత్బుల్లాపూర్:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతినగర్‌లోని కే జి ఆర్ కన్వెన్షన్లో జరిగిన వివాహ శుభకార్యానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతన వధూవరులను కలిసి ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఆంధ్రజ్యోతి' ఫొటోగ్రాఫర్ మాచర్ల నాగేశ్వరావు కు రాష్ట్రస్థాయి అవార్డు.

( ఆగస్టు - 17- హంస కలంవార్త )



ఫొటోగ్రాఫర్ మాచర్ల నాగేశ్వరరావుకు రాష్ట్రస్థాయి ఉత్తమ వార్త ఫొటోగ్రఫీ పోటీలో కన్సొలేషన్ బహుమతి లభించింది. దశాబ్ద కాలంగా ఫొటో జర్నలిస్టుగా పనిచేస్తున్న ఈయన కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి జోన్లలో, అదేవిధంగా హైదరాబాద్ ఫొటోగ్రాఫర్గా తన సేవలు అందిస్తున్నారు. 187వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫొటో జర్నలిస్టుల సంఘం రాష్ట్రస్థాయి ఉత్తమ వార్త ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహించింది. 33 జిల్లాల నుంచి దాదాపు 102 ఎంట్రీలకు 306 ఛాయాచిత్రాలు వచ్చాయి. వీటిలో జ్యూరీ సభ్యులు నాగేశ్వరరావు పంపించిన 'రోడ్డు పక్కన చిరు వ్యాపారం చేసుకుంటూనే తన బిడ్డలను ఊయలలో ఊగిస్తున్న తల్లి' ఫొటోను కన్సొలేషన్ బహుమతికి ఎంపిక చేశారు. ఈ నెల 19న నగరంలో ఆయనకు బహుమతి ప్రదానం చేయనున్నారు.



## నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



(ఆగస్టు 17 -- హంస కలంవార్త)



చేవెళ్ల: శంకర్‌పల్లి మండలం టంగటూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే నం.23లో డీసీపీ కార్యాలయ స్థలాన్ని రక్షించాలి




(ఆగస్టు 17 -- హంస కలంవార్త)





కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్‌బషీరాబాద్‌లోని సర్వే నం.23లో డీసీపీ కార్యాలయం కోసం కేటాయించిన రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని తక్షణమే రక్షించాలని ఆకుల సతీష్ టీమ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రజావాణిలో అధికారులను కలిసి వినతిపత్రం అందజేసిన ఆకుల సతీష్ టీమ్ సభ్యులు, ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించిన స్థలానికి వెంటనే అడ్వాన్స్ పొజిషన్ ఇచ్చి, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ భూమిని ఇతర నిర్మాణాలకు అప్రోచ్ రోడ్డుగా ఉపయోగించకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిబంధనల ప్రకారం ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని అధికారులను కోరారు. వారంలోపు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోతే కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట శనివారం శాంతియుత నిరసన చేపడతామని ఆకుల సతీష్ టీమ్ హెచ్చరించింది.

## కేసీఆర్ పథకాలను ఒక్కొక్కటిగా తొలగించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: హరీశ్ రావు

(ఆగస్టు 17 -- హంస కలంవార్త )




హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా తొలగించడమే లక్ష్యంగా పెట్టుకుందని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బీమా పథకం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 42 లక్షల 15 వేల మంది రైతులకు ఈ పథకం భరోసా కల్పించిందని పేర్కొన్నారు. అయితే ఆగస్టు 13 నుంచి రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం నిలిపివేసిందని హరీశ్ రావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకురానున్న బీమా పథకం వల్ల సుమారు 13 లక్షల మంది రైతులు బీమా సౌకర్యానికి దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని ప్రస్తావిస్తూ, గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం రూ.19 వేల కోట్ల బకాయిలు పెట్టిపోతే, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ బకాయిలను చెల్లించిందని హరీశ్ రావు తెలిపారు. ప్రభుత్వాలు మారినప్పటికీ గత ప్రభుత్వాలు అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలను కొనసాగించాలన్న కనీస ఇంగితం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పాత రైతు బీమా పథకాన్నే యథాతథంగా కొనసాగించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోందని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ

( ఆగస్టు-17- హంస కలం వార్త)



శేరిలింగంపల్లి: తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పర్వదినాన్ని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించుకోవాలని గౌరవ పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. బోనాల ఉత్సవాల్లో భాగంగా వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని సుమిత్రనగర్ కాలనీలో నిర్వహించిన ఫలహారం బండి, తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆషాఢ మాస బోనాల పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు, తాజా మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, పాత్రికేయ మిత్రులు, మహిళా సోదరీమణులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక బోనాల శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి కృప, ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. తెలంగాణ ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు నిధులు మంజూరు చేయడం సంతోషకరమని గాంధీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ, ఈ ఏడాది బోనాల ఉత్సవాల కోసం రూ.20 కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 92 దేవాలయాలకు రూ.30,71,000 నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సదుపాయాలు తదితర అన్ని ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలను జరుపుకునేలా అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారని చెప్పారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయి నుంచే కార్యాచరణ: మీనాక్షీ నటరాజన్

(ఆగస్టు 17 -- హంస కలంవార్త)




హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంపై పార్టీ నాయకత్వం దృష్టి సారించింది. గాంధీ భవన్‌లో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పిఏసి సమావేశంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయడం, ప్రజలకు మరింత చేరువ కావడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మీనాక్షీ నటరాజన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు మరింత పటిష్టంగా తీర్చిదిద్దేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను నిరంతరం తెలుసుకుంటూ, వాటి పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో చురుకైన పాత్ర పోషించాలని అన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు ప్రతి కార్యకర్తను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ప్రతి కాంగ్రెస్ నాయకుడు ఎప్పటికప్పుడు కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ, కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి కృషి, సమష్టి నాయకత్వంతోనే కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయగలమని మీనాక్షీ నటరాజన్ అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని సంస్థాగతంగా మరింత పటిష్టం చేసేందుకు అవసరమైన కార్యాచరణపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, సుధీర్ రెడ్డి, సునీత మహేందర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్, హరివర్ధన్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, బండి రమేష్, పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై వారాంతపు సంతను తొలగించాలి

(ఆగస్టు 17 -- హంస కలంవార్త )




ప్రజావాణిలో జీసీఎంసీ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం జీడిమెట్ల: సుచిత్ర--కుత్బుల్లాపూర్ ప్రధాన రహదారిలోని కృష్ణానగర్--జయరాంనగర్ ప్రాంతంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న వారాంతపుసంత కారణంగా తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని జీడిమెట్ల 132వ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సమస్యపై సోమవారం ప్రజావాణిలో జీసీఎంసీ డిప్యూటీ కమిషనర్‌కు వీరారెడ్డి నరేందర్ రెడ్డి వినతిపత్రం సమర్పించారు. ప్రధాన రహదారిపై నిర్వహిస్తున్న వారాంతపు సంతను తొలగించి, సంత నిర్వహణకు ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలని ఆయన కోరారు. ప్రతి ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సంత కారణంగా ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని తెలిపారు. వ్యాపారులు, కొనుగోలుదారులు రహదారిపైకి రావడంతో ద్విచక్ర వాహనాలు, కార్లు, భారీ వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అంబులెన్స్‌లు, అత్యవసర సేవల వాహనాలు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకునే పరిస్థితి ఏర్పడటం ఆందోళనకరమని వీరారెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ప్రజల భద్రత, సౌకర్యం, సురక్షిత రాకపోకలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వారాంతపు సంత నిర్వహణకు అనువైన ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించి, ఇకపై అక్కడే సంత నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాముడు యాదవ్, మహిళా నాయకురాలు ఇందిరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎంసీ ప్రజావాణికి 29 దరఖాస్తులు

ఆగస్టు 17, 2026 -- హంస కలం వార్త



టౌన్ ప్లానింగ్ విభాగానికి అత్యధికంగా 21 దరఖాస్తులు మల్కాజ్‌గిరి: ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ( ఎం ఎం సి ) ఆధ్వర్యంలో ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 29 దరఖాస్తులు అందాయి.ఆగస్టు 17న అందిన దరఖాస్తుల్లో టౌన్ ప్లానింగ్ విభాగానికి 21, ఇంజినీరింగ్ విభాగానికి 5, రెవెన్యూ విభాగానికి 3 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.ప్రజల నుంచి అందుతున్న ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదులు, వినతులపై నిర్లక్ష్యం లేకుండా స్పందిస్తూ, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలను దరఖాస్తుదారులకు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, వారి సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించడం లక్ష్యంగా ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలు, వినతులను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎం ఎం సి అధికారులు కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కమిషనర్లు రఘు ప్రసాద్, వేణు గోపాల్, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు, అదనపు చీఫ్ సిటీ ప్లానర్ రంజిత్ కుమార్, చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వెంకటేశ్వర్ రెడ్డి, యూబీడీ డైరెక్టర్ సునంద, వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ ఎంటమాలజిస్ట్ మాధవ రెడ్డి, రెవెన్యూ సూపరింటెండెంట్ అజ్మత్, హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ జీఎం జి.ఎం. ముస్తఫాతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జహంగీర్ భాయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పున్నారెడ్డి

(ఆగస్టు -17 -హంస కలంవార్త)



కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జహంగీర్ భాయ్ జన్మదినం సందర్భంగా మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జహంగీర్ భాయ్‌కు పుష్పగుచ్ఛం అందించి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 2007వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, నటుడు, సీనియర్ పాత్రికేయులు సోమిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబేద్, మరలింగ, హర్భజన్ సింగ్ తదితరులు పాల్గొని జహంగీర్ భాయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# హైడ్రాను తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలి

-ప్రభుత్వానికి మద్దతు తెలిపిన వివిధ వృత్తిదారులు
-హైడ్రా కమిషనర్‌ను కలిసిన పలువురు వృత్తి నిపుణులు



( ఆగస్టు-17- హంస కలంవార్త )
గొలుసుకట్టు చెరువులను అభివృద్ధి చేసి, వరదలు లేని నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే లక్ష్యంతో హైడ్రాను దిశానిర్దేశం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ రంగాలకు చెందిన వృత్తి నిపుణులు మద్దతు తెలిపారు. హైడ్రాను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి చెరువులు, వరద కాలువలను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. నగరంతో పాటు శివారు ప్రాంతాలకు చెందిన పలువురు న్యాయవాదులు, పర్యావరణవేత్తలు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, రియల్ ఎస్టేట్ రంగానికి చెందినవారు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ను కలిసి హైడ్రా చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతు తెలిపారు. హైడ్రా పునరుద్ధరించిన చెరువులను పరిశీలించిన పలువురు వృత్తి నిపుణులు వాటి అభివృద్ధి తీరుపై హర్షం వ్యక్తం చేశారు. నగరంలోని చెరువులన్నింటినీ ఇదే తరహాలో ఇన్‌లెట్లు, ఔట్‌లెట్లతో అభివృద్ధి చేస్తే వరదలను చాలా వరకు నియంత్రించవచ్చని అభిప్రాయపడ్డారు. చెరువుల పరిసరాల్లో హైడ్రా అభివృద్ధి చేస్తున్న పచ్చదనం భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. గతంలో చెరువుల్లో మూడు మీటర్ల మేర పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, పూడిక కారణంగా నీరు భూమిలోకి ఇంకే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. ప్రస్తుతం పూడికను తొలగించి చెరువులను అభివృద్ధి చేయడంతో పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షాలకే చెరువుల్లో నీరు చేరి స్వచ్ఛంగా కనిపిస్తున్నాయని వారు తెలిపారు. జలవనరులను పరిరక్షించడం ద్వారా ప్రకృతి సంరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని, ఆ దిశగా హైడ్రా చేపడుతున్న చర్యలు అభినందనీయమని అన్నారు. అదేవిధంగా పార్కులు, ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాలు కబ్జాలకు గురికాకుండా చూడటం సాధారణ విషయం కాదని పలువురు పేర్కొన్నారు. హైడ్రా పట్ల నగర ప్రజల్లో నమ్మకం పెరిగిందని, ఇదే స్ఫూర్తితో కార్యక్రమాలను కొనసాగిస్తూ హైదరాబాద్‌లో ఆహ్లాదకరమైన, పర్యావరణహిత వాతావరణాన్ని మరింత మెరుగుపరచాలని కోరారు. చెరువులు, వరద కాలువలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు హైడ్రా చర్యలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ భద్రతా చర్యలు

( ఆగస్టు -17- హంస కలంవార్త )
ఖాజాగూడ డిపిఎస్ మరియు మల్కంచెరువు ప్రాంతాలలో జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్ ఆకస్మిక తనిఖీ సైబరాబాద్ కమ్యూనిటీకి మెరుగైన, సురక్షితమైన ట్రాఫిక్ వ్యవస్థను అందించడమే లక్ష్యంగా సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ సున్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ సోమవారం ఖాజాగూడ మరియు మల్కంచెరువు ప్రాంతాలలో పర్యటించి, అక్కడి ట్రాఫిక్ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఖాజాగూడలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ( డిపిఎస్ ) వద్ద ఏర్పాటు చేయతలపెట్టిన ప్రతిపాదిత నూతన యూ-టర్న్ ప్రాంతాన్ని పరిశీలించడంతో పాటు, స్థానిక ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించారు.

**కీలక ఆదేశాలు మరియు సూచనలు:**





కొత్త యూ-టర్న్ ఏర్పాటు: ఖాజాగూడ డి పి ఎస్ వద్ద ప్రస్తుతం ఉన్న పాత యూ-టర్న్‌ను పూర్తిగా మూసివేసి, దానికంటే సుమారు 70 మీటర్ల ముందుగా కొత్త యూ-టర్న్‌ను ఏర్పాటు చేయాలని అడీసీపీ ట్రాఫిక్ (శేరిలింగంపల్లి), ఏసిపి మాదాపూర్ ట్రాఫిక్, మరియు ఎస్ హెచ్ ఓ రాయదుర్గం ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, వాహనదారులు రాంగ్ రూట్‌లో (తప్పు మార్గంలో) ప్రయాణించడాన్ని పూర్తిగా నియంత్రించవచ్చని తెలిపారు. మల్కంచెరువు హైటెన్షన్ రోడ్డు పరిశీలన: అనంతరం మల్కంచెరువు వెనుక వైపు ఉన్న హైటెన్షన్ రోడ్డును సందర్శించి ట్రాఫిక్ రద్దీని సమీక్షించారు. తక్కువ దూరంలోనే రెండు యూ-టర్న్‌లు ఉండటం వల్ల వాహనాల రాకపోకల్లో గందరగోళం ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని గుర్తించారు. ఈ నేపథ్యంలో, అతి తక్కువ దూరంలో ఉన్న ఆ రెండు యూ-టర్న్‌లను మూసివేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రతను మరింత మెరుగుపరచడానికి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి మరియు వాహనాల సజావు రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన అన్ని ముందస్తు చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో స్థానిక ట్రాఫిక్ అధికారులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీతో 2 లక్షల మందికి ఉపాధి



(ఆగస్టు -17- హంస కలంవార్త )
జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులన్నీ 2028 మార్చి వరకు పూర్తి చేస్తామని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 3,245 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న ఈ పారిశ్రామిక వాడకు రూ.15 వేల కోట్ల పెట్టుబడులు వచ్చేలా లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన చెప్పారు. సోమవారం నాడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయెల్ లు న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ ( ఎన్ఐసీడీఐటీ ) వీడియో కాన్ఫరెన్సులో శ్రీధర్ బాబు సచివాలయం నుంచి వర్చువల్ గా పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పరిశ్రమల మంత్రులు ఈ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. జహీరాబాద్ స్మార్ట్ సిటీలో పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండు లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని శ్రీధర్ బాబు వివరించారు.



ఈ స్మార్ట్ సిటీలో భూమి రూపంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శాతం ఉండగా, కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పనులకు నిధులు అందజేస్తోంది. ఇప్పటికే స్పెషల్ పర్పస్ వెహికల్ ( ఎస్ పి వి ) కు అభివృద్ధి ప్రణాళికను అందజేసినట్టు శ్రీధర్ బాబు తెలిపారు. ఇంజనీరింగ్, ప్రొక్యూర్ మెంట్, కన్ స్ట్రక్షన్ (ఇపిసి) పద్ధతిలో జరుగుతున్న పనులు ముందుగా నిర్ణయించిన సమయానికి పూర్తవుతాయిని శ్రీధర్ బాబు వెల్లడించారు. నీటి సరఫరా పనుల టెండర్ల ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. విద్యుత్తు సరఫరా పనులను కూడా గడువులోగా పూర్తి చేస్తామని వివరించారు. భవ్య (భారత్ అవుద్యోగిక్ వికాస్ యోజన్ ) పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 100 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల్లో నాలుగింటిని తెలంగాణకు కేటాయించాలని మంత్రి పీయూష్ గోయెల్ ను కోరారు. వీడియో కాన్ఫరెన్సులో టిజిఐఐసి ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య, పరిశ్రమల కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.





# యూపీ ఎన్నికలకు BJP మాస్టర్ ప్లాన్.. జాతీయ కార్యవర్గంలో అగ్రపీఠం ఆ రాష్ట్రానికే..



హంస కలంవార్త :
బీజేపీ ప్రకటించిన కొత్త జాతీయ కార్యవర్గంలో ఉత్తర్‌ప్రదేశ్‌కు భారీ ప్రాధాన్యం దక్కింది. కీలక పదవుల్లో యూపీకి చెందిన ఎనిమిది మందికి చోటు కల్పించగా, తెలంగాణ నుంచి ఒక్కరికీ అవకాశం లభించలేదు. 2027 యూపీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే బీజేపీ జాతీయ కార్యవర్గంలో యూపీకి అత్యధిక ప్రాధాన్యత కల్పించినట్లు రాజకీయ విశ్లేషణలు సూచిస్తున్నాయిభారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రకటించిన కొత్త జాతీయ కార్యవర్గాన్ని పరిశీలిస్తే ఆ పార్టీ ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకున్నట్టు స్పష్టంగా అర్థమవుతుంది. నితిన్ నబీన్ తన కొత్త టీమ్‌లో యూపీకి సింహభాగం కట్టబెట్టగా, తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక్కరికి కూడా చోటు కల్పించలేదు. జాబితాలో ప్రధాన కార్యదర్శులుగా ఉన్న హరీష్ ద్వివేది, స్మృతి ఇరానీ, జాతీయ కార్యదర్శులుగా ఉన్న భోలా సింగ్, సంగీత యాదవ్, జాతీయ ఉపాధ్యక్షులుగా ఉన్న రేఖా వర్మ, డా. తారిఖ్ మన్సూర్ ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారే. వీరితో పాటు ఓబీసీ మోర్చా జాతీయాధ్యక్షుడిగా అమర్‌పాల్ మౌర్య, మైనారిటీ మోర్చా జాతీయాధ్యక్షుడిగా కున్వర్ వాషిత్ అలీని నితిన్ నబీన్ ఎంపిక చేశారు. పరిమిత సంఖ్యలో ఏర్పాటు చేసుకున్న జాతీయ కార్యవర్గంలో యూపీ నుంచి ఏకంగా 8 మందికి కీలక బాధ్యతలు అప్పగించడం వెనుక వ్యూహం 2027లో జరగనున్న ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలే అని అర్థమవుతోంది2027లో జరిగే యూపీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. వారిలో ముఖ్యంగా ఓబీసీ మోర్చాకు అమర్‌పాల్ మౌర్యను ఎంపిక చేయడం వ్యూహాత్మకంగా చూడొచ్చు. తెలంగాణకు చెందిన డా. కే. లక్ష్మణ్ స్థానంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓబీసీ నేత అమర్‌పాల్ మౌర్యకు జాతీయ ఓబీసీ మోర్చా పగ్గాలు అప్పగించడం వెనుక ఆ రాష్ట్రంలో సామాజిక సమీకరణాలను బలోపేతం చేసే లక్ష్యం కనిపిస్తోంది. మౌర్య, కుష్వాహ, శాక్య, సైని వంటి ప్రభావవంతమైన వెనుకబడిన వర్గాలను ఆకట్టుకోవడమే లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు తెలుస్తోంది.

ఈ నియామకం ఎందుకు కీలకం?

2014 నుంచి యూపీలో బీజేపీకి అండగా నిలిచిన ఓబీసీ ఓటు బ్యాంకులో 2024 లోక్‌సభ ఎన్నికల్లో కొంత చీలిక వచ్చింది. ఓబీసీ వర్గాల్లో యాదవులు సమాజ్‌వాదీ పార్టీ వెంట నిలవగా, యాదవేతర ాదీజ వర్గాలు కాషాయదళానికి వెన్నుదన్నుగా నిలిచాయి. సమాజ్‌వాదీ పార్టీ ాణూ’ (వెనుకబడిన వర్గాలు, దళిత వర్గాలు, మైనార్టీ వర్గాలు) పేరుతో అమలు చేసిన వ్యూహం 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఓటుబ్యాంకుకు గండి పెట్టి గట్టి ఎదురుదెబ్బ తగిలేలా చేసింది. ఈ క్రమంలో తాము చేజార్చుకున్న యాదవేతర ఓబీసీ వర్గాలను మళ్లీ తమవైపు తిప్పుకునే వ్యూహాల్లో కమలనాథులు నిమగ్నమయ్యారు. ఈ క్రమంలోనే మౌర్య వర్గానికి చెందిన రాజ్యసభ సభ్యులు అమర్‌పాల్ మౌర్యను ఎంపిక చేసినట్టుగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.యూపీ రాజకీయాల్లో కేశవ్‌ప్రసాద్ మౌర్య తర్వాత జాతీయ స్థాయిలో మౌర్య సామాజిక వర్గానికి చెందిన కీలక నేతగా అమర్‌పాల్ మౌర్య ఎదిగారు. గతంలో యూపీ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఆయన, ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లో నాన్-యాదవ్ ఓబీసీ ఓట్లను మళ్లీ బీజేపీ వైపు తిప్పుకోవడానికి ఈ నియామకం ఉపయోగపడుతుందని పార్టీ నాయకత్వం భావిస్తోంది.

మరోవైపు కేంద్ర మంత్రిగా పనిచేసిన స్మృతి ఇరానీ 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఓడించి యావద్దేశం దృష్టిని ఆకట్టుకున్నారు. మాటకారితనంతో పార్టీలో మంచి వక్తగా పేరుగాంచిన ఆమె జాతీయ ప్రధాన కార్యదర్శి పదవిని చేపట్టడం ద్వారా యూపీలోనే కాదు దేశవ్యాప్తంగా ఆమె సేవలను పార్టీ మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని భావిస్తోంది. ఆమెతో పాటు ఉత్తర ప్రదేశ్‌కు చెందిన హరీష్ ద్వివేదికి కూడా జాతీయ ప్రధాన కార్యర్శిగా బాధ్యతలు అప్పగించగా.. యువ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు సంగీతా యాదవ్‌కు జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. మొత్తంగా ఈ జాతీయ బృందంలో 40 ఏళ్ల లోపు వయసున్న వారు 6 గురు, 40--49 ఏళ్ల మధ్య వయసున్న వారు 15 మంది, మరియు 50--59 ఏళ్ల మధ్య వయసున్న వారు 21 మంది ఉన్నారు.

# సినీ ప్రేమికులు తప్పక చూడాల్సిన సినిమా ఇది: అల్లు అర్జున్

-'డిసి' సినిమాను 'తమిళ క్లాసిక్' అని కొనియాడిన అల్లు అర్జున్
-ప్రతీ సినీ ప్రేమికుడు చూడాల్సిన కళాఖండం అని వ్యాఖ్య
-దర్శకుడు అరుణ్, సంగీత దర్శకుడు అనిరుధ్‌పై ప్రశంసలు
-హీరోగా నటించిన లోకేశ్ కనగరాజ్‌ను ప్రత్యేకంగా అభినందించిన బన్నీ
-ఈ రివ్యూతో అల్లు అర్జున్-లోకేశ్ కాంబోపై ఊహాగానాలకు మరింత బలం



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ఇటీవల విడుదలైన తమిళ థ్రిల్లర్ 'డిసి' సినిమాపై ప్రశంసల వర్షం కురిపించారు. ఈ చిత్రాన్ని ఒక 'తమిళ క్లాసిక్'గా అభివర్ణిస్తూ, ప్రతీ సినిమా ప్రేమికుడు తప్పక చూడాల్సిన కళాఖండం అని సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఆయన తాజా రివ్యూ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. "'డిసి' చూశాను! ఇదొక తమిళ క్లాసిక్. ప్రతీ సినిమా ప్రేమికుడు తప్పక చూడాలి. దీన్ని అర్థం చేసుకున్న వారికి ఇది ఒక కవిత్వం లాంటిది" అంటూ అల్లు అర్జున్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. చిత్ర బృందానికి అభినందనలు తెలుపుతూ, దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్‌కు తన అత్యున్నత గౌరవాన్ని తెలియజేశారు. రాకీ, సాని కాయిధమ్, కెప్టెన్ మిల్లర్ వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అరుణ్ పనితనాన్ని ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. సినిమాకు తన సంగీతంతో ప్రాణం పోసిన అనిరుధ్ రవిచందర్‌ను 'అబ్సొల్యూట్ మాస్టర్ బ్లాస్టర్' అని పొగిడిన బన్నీ, సాంకేతికంగా సినిమా అత్యున్నత స్థాయిలో ఉందని అన్నారు. ఇక ఈ చిత్రంలో కథానాయకుడిగా నటించిన ప్రముఖ దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌ను 'ప్రాజెక్ట్‌కు అతిపెద్ద ఆధారం' అని అభివర్ణించారు. ఆ పాత్రలో లోకేశ్ జీవించారని ప్రశంసించారు. కథానాయిక వామికా గబ్బితో పాటు ఇతర నటీనటులందరూ అద్భుతంగా నటించారని తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ట్రెండ్ అవుతున్న ఈ సినిమాకు అల్లు అర్జున్ రివ్యూ మరింత బూస్ట్ ఇచ్చింది. ఇప్పటికే ఈ సినిమాను సూపర్ స్టార్ మహేశ్ బాబు కూడా మెచ్చుకున్న సంగతి తెలిసిందే. కాగా, అల్లు అర్జున్ తన తదుపరి చిత్రం 'రాకా' (దర్శకుడు అట్లీ) తర్వాత లోకేశ్ కనగరాజ్‌తో ఒక సినిమా చేసే అవకాశం ఉందంటూ కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో లోకేశ్ నటనను బన్నీ ప్రత్యేకంగా ప్రశంసించడం ఈ ఊహాగానాలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ చిత్రం, అల్లు అర్జున్ రివ్యూతో తెలుగు ప్రేక్షకుల్లో కూడా ఆసక్తిని పెంచింది.

# భారత్‌లో 'స్పైడర్ మ్యాన్' వసూళ్ల సునామీ.. రూ. 500 కోట్లు కొల్లగొట్టిన హాలీవుడ్ చిత్రం.. వరల్డ్‌వైడ్‌గా ఎంత రాబట్టిందంటే!




వరల్డ్‌వైడ్‌గా 2 బిలియన్ డాలర్ల మార్క్‌ను దాటిన స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ భారత బాక్సాఫీస్ వద్ద రూ. 500 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన చిత్రం ఇండియాలో అత్యధిక వసూళ్లు సాధించిన హాలీవుడ్ చిత్రంగా సరికొత్త రికార్డ్ జులై 31న విడుదలైన ఈ సినిమాకు డెస్టిన్ డానియల్ దర్శకత్వం హాలీవుడ్ స్టార్స్ టామ్ హాలండ్, జెండయా ప్రధాన పాత్రల్లో నటించిన సూపర్ హీరో చిత్రం 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. జులై 31న విడుదలైన ఈ సినిమా, అంచనాలకు మించి భారీ విజయాన్ని నమోదు చేస్తూ గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద 2 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 19,120 కోట్లు) మార్క్‌ను దాటింది. మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ (ఎంసీయూ) నుంచి 38వ చిత్రంగా వచ్చిన ఈ సినిమా, కలెక్షన్ల పరంగా సరికొత్త రికార్డులు నెలకొల్పుతోంది. ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా సంస్థ 'ది హాలీవుడ్ రిపోర్టర్' కథనం ప్రకారం.. ఈ చిత్రం ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 2.02 బిలియన్ డాలర్లను వసూలు చేసింది. కేవలం గ్లోబల్ మార్కెట్‌లోనే కాకుండా భారతీయ బాక్సాఫీస్ వద్ద కూడా ఈ చిత్రం ప్రభంజనం సృష్టించింది. ఇండియాలో రూ. 500 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, ఇక్కడ అత్యధిక వసూళ్లు రాబట్టిన హాలీవుడ్ చిత్రంగా సరికొత్త చరిత్ర సృష్టించింది. భారీ విజయాలు సాధించిన క్రిస్టోఫర్ నోలన్ చిత్రం 'ది ఒడిస్సీ', 'అబ్సెషన్' రికార్డులను ఇది బద్దలు కొట్టింది. డెస్టిన్ డానియల్ క్రెటన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో టామ్ హాలండ్ మరోసారి స్పైడర్ మ్యాన్‌గా అద్భుతమైన నటన కనబరిచారు. జెండయా... మిచెల్ జోన్స్-వాట్సన్ పాత్రలో ఆకట్టుకున్నారు. ఈ చిత్రంలో స్పైడర్ మ్యాన్ ఒక కొత్త, శక్తిమంతమైన ప్రతినాయకుడిని ఎదుర్కోవడమే కాకుండా, శారీరకంగా ఊహించని మార్పులకు లోనవుతాడు. ఈ కాన్సెప్ట్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. కెవిన్ ఫేజ్, అమీ పాస్కల్ నిర్మించిన ఈ చిత్రంలో జాకబ్ బటాలన్ (నెడ్ లీడ్స్), క్రోండన్ (టూంబ్‌స్టోన్), శాడీ సింక్ (జీన్ గ్రే) ముఖ్య పాత్రలు పోషించారు. వీరితో పాటు మార్క్ రఫెలో (హల్క్), జోన్ బెర్న్‌తల్ (పనిషర్), మైఖేల్ మాండో (స్కార్పియన్) వంటి ప్రముఖ నటులు కూడా ఈ సినిమాలో భాగమై అదనపు ఆకర్షణగా నిలిచారు. మొత్తం మీద 'బ్రాండ్ న్యూ డే' మార్వెల్ స్టూడియోస్‌కు మరో భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిపోయింది.

# అందానికి అదృష్టం తోడైతే ఇలాగే ఉంటుంది మరి!



'మిరాయ్'తో మెప్పించిన రితికా బలమైన కథ కోసమే తీసుకున్న గ్యాప్ 'కొరియన్ కనకరాజు'తో భారీ హిట్ మరిన్ని అవకాశాలతో దూసుకు పోయే ఛాన్స్ ఒకప్పుడు మీనా .. రంభ .. నగ్మా వంటి బొద్దుగా ఉన్న బ్యూటీలు తెలుగు తెరను ఒక ఊపు ఊపేశారు. స్టార్ హీరోలతో కలిసి వరుస విజయాలను అందుకుంటూ, తమ కెరియర్ ను పరుగులు తీయించారు. అలా కాస్త బొద్దుగా కనిపిస్తూ .. క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ తో ఈ మధ్య కాలంలో యూత్ ను ఆకట్టుకున్న బ్యూటీగా రితికా నాయక్ కనిపిస్తుంది. 'మిరాయ్' సినిమాలో ఈ సుందరిని చూసిన కుర్రాళ్లు, థియేటర్స్ దగ్గరే మనసులు పోగొట్టుకున్నారు. ఈ ముద్దుగుమ్మ నెలకో సినిమా చేస్తే బాగుండునే అనుకున్నారు. కానీ 'మిరాయ్' మాదిరిగానే తనకి బాగా నచ్చే కంటెంట్ కోసం రితికా ఎదురుచూస్తూ వచ్చిందనే విషయం, 'కొరియన్ కనకరాజు' రిలీజ్ తరువాతనే అర్థమవుతోంది. రీసెంటుగా విడుదలైన ఈ సినిమా, అనూహ్యమైన రెస్పాన్స్ ను అందుకుంది. కొంత కాలంగా అసంతృప్తిగా ఉన్న వరుణ్ తేజ్ కి ఈ సినిమా ఫలితం ఊరటను ఇచ్చింది .. కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ సినిమాలోను నటన పరంగా .. గ్లామర్ పరంగా రితికా మంచి మార్కులు కొట్టేసింది. అందానికి అదృష్టం తోడైతే ఇలాగే ఉంటుందని అనిపించింది. కొంత కాలంగా టాలీవుడ్ లో హీరోయిన్స్ వైపు నుంచి సందడి తగ్గిందనే చెప్పాలి. ఒకటి రెండు సినిమాలు చేసుకుపోతున్నారే తప్ప, నిలకడగా ఎవరూ సక్సెస్ లు సాధించలేకపోతున్నారు. టాప్ త్రీ .. టాప్ 5 అంటూ గతంలో మాదిరిగా ఒక జాబితా చూసుకుంటే, ఎవరూ కనిపించని ఒక గందరగోళం ఉంది. అలాంటి పరిస్థితుల్లో మరో భారీ హిట్ ను అందుకున్న రితికా, మరిన్ని అవకాశాలతో బిజీ అవుతుందేమో చూడాలి.

# కావ్యా మారన్-అనిరుధ్ రవిచందర్ పెళ్లి..? ఈసారి తేదీ, వేదిక కూడా వచ్చేశాయి!

-కావ్య మారన్, అనిరుధ్ పెళ్లిపై మళ్లీ ఊపందుకున్న ఊహాగానాలు
-ఈసారి ఏకంగా తేదీ, వేదికను ప్రస్తావిస్తూ జోరుగా ప్రచారం
-నవంబర్ 10న గ్రీస్‌లో వీరి వివాహం అంటూ కథనాలు
-ప్రైవేట్‌గా డెస్టినేషన్ వెడ్డింగ్ ప్లాన్ చేస్తున్నారంటూ చర్చ
-ఇరు కుటుంబాల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు



సన్‌రైజర్స్ హైదరాబాద్ సీఈఓ కావ్య మారన్, సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ పెళ్లి చేసుకోబోతున్నారంటూ గతంలో ఎన్నోసార్లు ఊహాగానాలు వినిపించాయి. అయితే, ఆ వార్తల్లో ఎప్పుడూ స్పష్టత ఉండేది కాదు. కానీ ఈసారి మాత్రం ఏకంగా పెళ్లి తేదీ, వేదికతో సహా వార్తలు ప్రచారంలోకి రావడంతో ఈ వ్యవహారం మరోసారి ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో వచ్చిన పుకార్లకు, ఇప్పటి ప్రచారానికి మధ్య ఇదే ప్రధానమైన తేడా. వివరాల్లోకి వెళితే, కావ్య మారన్, అనిరుధ్ రవిచందర్ ఈ ఏడాది నవంబర్ 10న వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారని సోషల్ మీడియాలో, సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. వీరి పెళ్లికి గ్రీస్ వేదిక కానుందని కథనాలు వస్తున్నాయి. తొలుత సీషెల్స్‌లో వీరి వివాహం జరుగుతుందని ప్రచారం జరిగినా, తాజాగా గ్రీస్ పేరు బలంగా వినిపిస్తోంది. భారీ ఎత్తున కాకుండా, కేవలం అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య డెస్టినేషన్ వెడ్డింగ్‌గా దీన్ని ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. వివాహం తర్వాత మరికొన్ని ప్రదేశాల్లో ఇద్దరూ కలిసి సమయం గడపాలని కూడా నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. కావ్య మారన్ సన్ నెట్‌వర్క్ ఛైర్మన్ కళానిధి మారన్ కుమార్తెగా, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు వ్యవహారాలు చూసుకుంటూ ఐపీఎల్ ద్వారా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలయ్యారు. మరోవైపు, అనిరుధ్ తన సంగీతంతో దక్షిణాదిని, ఉత్తరాదిని ఒకేలా ఉర్రూతలూగిస్తున్న స్టార్ కంపోజర్. వీరిద్దరి మధ్య స్నేహం ఉందని, అది ప్రేమగా మారిందని ఎప్పటినుంచో గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో వచ్చిన ఊహాగానాలను ఇరు పక్షాలు ఖండించలేదు, అలాగని అంగీకరించనూ లేదు. అయితే, ఈసారి పెళ్లి తేదీ, ప్రదేశం వంటి వివరాలు బయటకు రావడంతో ఈ వార్తల్లో నిజం ఉండొచ్చని చాలామంది భావిస్తున్నారు. ఏదేమైనా, ఈ వార్తలపై ఇప్పటివరకు కావ్య లేదా అనిరుధ్ కుటుంబాల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ ప్రచారంలో ఎంతవరకు వాస్తవం ఉందో తెలియాలంటే, ఇరు కుటుంబాల్లో ఎవరో ఒకరు స్పందించే వరకు వేచి చూడాల్సిందే.

Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037,
Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449